క్లుప్తంగా

ఓటరు సర్వేను వేగవంతం చేయాలి

అర్వపల్లి : ఓటరు జాబితా సవరణ కోసం చేపట్టిన ఇంటింటి సర్వేను వేగవంతం చేయాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌లు, రికార్డ్ అసిస్టెంట్‌లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. ఓటరు జాబితా సవరణకు సంబంధించి బీఎల్‌ఓలు నిర్వహిస్తున్న ఆన్‌లైన్ నమోదును పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో గిర్దావర్‌లు పాటి వెంకట్‌రెడ్డి, ప్రసన్న, రికార్డు అసిస్టెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిరాల : ఆయా గ్రామాల బీఎల్‌ఓలు ఓటర్ లిస్టుకు సంబంధించి ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ అమీన్ సింగ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కస్తూరి రాణి శ్రీనివాస్‌రెడ్డి, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కోర్టు నిర్మాణ స్థలం పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న న్యాయవాదులు

చివ్వెంల : నూతన కోర్టు భవన నిర్మాణానికి ఐలాపురం శివారులో ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని సూర్యాపేట బార్ అసోసియేషన్ సభ్యులు సోమవారం సందర్శించి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డపుకు మల్లయ్య, డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు వసంత సత్యనారాయణ పిళ్లే యాదవ్, బొల్లెద్దు వెంకటరత్నం, సీనియర్ న్యాయవాది జె.శశిధర్, కె. సుధాకర్ పాల్గొన్నారు.

వృద్ధులకు ఆర్థికసాయం

సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని కమ్యూనిటీ డవలప్‌మెంట్ సెంటర్ (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో నిరుపేదలకు, వృద్ధులకు, వితంతు మహిళలకు ఆర్థికంగా చేయూతను అందిస్తున్నట్లు సీడబ్ల్యూసీ అధ్యక్షుడు వంగాల రత్నప్రసాద్ తెలిపారు. సీడబ్ల్యూసీ ఆవిర్భవించి ఏడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం సీడబ్ల్యూసీ సెంటర్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వృద్ధులకు ఆర్థిక చేయూతను అందించి మాట్లాడారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ ఉపాధ్యక్షుడు చింత కింద అనిల్‌కుమార్, జనరల్ సెక్రటరీ రాఘవేందర్, సూర్యాపేట డివిజన్ ప్రతినిధులు బొజ్జ ప్రశాంత్, మంద బెంజమెన్, వంగాల లాజర్, సంద్రపాటి లక్ష్మణ్, ఎం. జయరాజ్, బి. జయరాజ్, శేఖర్‌బాబు పాల్గొన్నారు.

నల్ల బెల్లం పట్టివేత

మద్దిరాల : అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లాన్ని పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఎస్ఐ ఎం.వీరన్న తెలిపిన ప్రకారం.. మామిండ్లమడవ గ్రామానికి చెందిన షేక్ సైదులు ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా నుంచి నాటు సారా తయారీకి ఉపయోగించే 30 క్వింటాళ్ల నల్లబెల్లాన్ని ఏపీలోని కలిగిరి మండలం దూదేకులపల్లికి చెందిన కాములూరి బావాజీ, నాగురి తారీఫ్‌తో కలిసి అశోక్ లేలాండ్ వాహనంలో అక్రమంగా రవాణా చేస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు గోరెంట్ల గ్రామ స్టేజీ సమీపంలో పట్టుకుని వాహనాన్ని సీజ్ చేసి ముగ్గురిపై కేసు నమోదు చేశారు.

వరద బాధితులకు చేయూత



కుక్కడంలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న మల్లం సతీష్

మద్దిరాల : వర్షాల కారణంగా కుక్కడంలో పలువురి ఇళ్లలోకి వర్షపు నీరు చేరి నిత్యావసర సరుకులు తడిసిపోయాయి. దీంతో గ్రామానికి చెందిన మల్లం సతీష్ అతడి సోదరుడు మల్లం సాగర్ జ్ఞాపకార్థం సోమవారం పలు కుటుంబాలకు నిత్యావసర సరకులను అందజేశారు. కార్యక్రమంలో జలగం నరేష్, మద్దెల మహేష్, తాళ్ల లింగయ్య, శిలివేరు చిరంజీవి, ఎడ్ల చిరంజీవి, క్రిష్టా, సుమన్ పాల్గొన్నారు.

కేజీబీవీ పరిశీలన



కేజీబీవీని పరిశీలిస్తున్న డీఈఈ, ఎంఈఓలు

అర్వపల్లి : భారీ వర్షాలతో నీట మునిగిన అర్వపల్లిలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాన్ని సోమవారం తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, పంచాయతీరాజ్ డీఈఈ బాబూరావు, నీటిపారుదల శాఖ డీఈఈ పిచ్చయ్య, ఎంఈఓ బాలునాయక్ సందర్శించారు. కేజీబీవీలో వర్షపు నీరు నిలువకుండా కాలువ నిర్మించే ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, శిగ నసీర్‌గౌడ్, అమీనుద్దీన్, దోరెపల్లి మధు, కేసగాని మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు తీవ్ర నష్టం



నూతనకల్ : కోతకు గురైన గుండ్లసింగారం బ్రిడ్జి



నూతనకల్ : కోతకు గురైన అల్లునూరు రహదారి



నూతనకల్ : వరద ప్రవాహానికి మాచనపల్లిలో మృతి చెందిన పశువులు



తుంగతుర్తి : కొత్తగూడెంలో ఇంటిలోకి చేరిన నీరు



జాజిరెడ్డిగూడెంలో నీట మునిగిన వరి పొలం



సూర్యాపేటలోని అమ్మగార్డెన్ ఎదుట ధ్వంసమైన రోడ్డు

అర్వపల్లి : భారీ వర్షాల మూలంగా నష్టం పెరుగుతోంది. ఈ వర్షాలతో మండలంలోని తిమ్మాపురం -సంగెం మధ్య రహదారిపై వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రెండు రోజులుగా ఈ రోడ్డుపై రాకపోకలు నిలిచిపోయయాయి. దీంతో కోడూరు గ్రామం జల దిగ్బంధంలో చిక్కుకుంది. కాగా గ్రామస్తులను వాగు దాటించడానికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ట్రాక్టర్‌ను ఏర్పాటుచేసి అత్యవసరం ఉన్న వారిని వాగు దాటిస్తున్నారు. అలాగే వివిధ గ్రామాల రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. జాజిరెడ్డిగూడెంలోని కేశవాపురం చెరువు సమీపంలో కౌలురైతు శిగ రవి సాగుచేస్తున్న ఐదెకరాల వరిపొలం పూర్తిగా నీట మునిగింది. దీంతో రూ.2లక్షలకు పైగానే నష్టం వాటిల్లింది. అలాగే గన్నెనాయక్‌తండాలో మాజీ ఎంపీటీసీ డెగావత్ స్వామి మూడెకరాల వరిపొలం నీటమునిగింది. కాగా మండల వ్యాప్తంగా అన్ని చెరువులు, కుంటలు నిండి అలుగుపోస్తున్నాయి. ఎడతెరిపిలేకుండా వర్షం పడుతుండటంతో పాత ఇళ్లు దెబ్బతింటున్నాయి. అర్వపల్లిలో నీట మునిగిన ఇళ్లలో సోమవారం కొన్ని నీళ్లు తగ్గాయి. దీంతో ఇళ్లలోని సామగ్రి పాడై స్థానికులు నష్టపోయారు. వర్షం కారణంగా ఏర్పడిన విద్యుత్ సమస్యలను మండల ఏఈ శ్రీకాంత్ సిబ్బందితో గ్రామాల్లో తిరిగి పరిష్కరించారు. భారీ వర్షాల నేపథ్యంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు సిబ్బందితో గ్రామాల్లో తిరుగుతూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

వర్షాలకు ఎస్సారెస్పీ కాలువకు కోత

భారీ వర్షాలతో శ్రీరాంసాగర్ రెండోదశ(ఎస్సారెస్పీ) కాలువలు ఎక్కడికక్కడ దెబ్బతింటున్నాయి. ఈ కాలువలకు కొన్నేళ్లుగా మరమ్మతులు లేకపోవడంతో వర్షాలకు నాని కోతకు గురవుతున్నాయి. రామన్నగూడెం శివారులో బక్కచెలక సమీపాన 71డీబీఎం కాలువ కోతకు గురైంది.

నూతనకల్ : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలు అపార నష్టాన్ని కలిగించాయి. మాచనపల్లి గ్రామ శివారులోని పాలేరు వాగు పొంగి ప్రవహించడంతో వ్యవసాయ క్షేత్రంలోని పశువుల పాకలో కట్టేసిన తొమ్మిది పశువులు, ఒకే గేదె మృతి చెందాయి. మిర్యాల గ్రామంలో ముత్యాలమ్మ కుంట తెగిపోవడంతో ఇళ్లలోకి వర్షపు నీరు చేరి ప్రజలకు అపార నష్టం వాటిల్లింది. వర్షపు నీటిలో తొమ్మిది మేక పిల్లలు గల్లంతయ్యాయి. అల్లునూరు గ్రామానికి వెళ్లే రహదారి వరద ప్రవాహానికి కోతకు గురై రాకపోకలు నిలిచిపోయాయి. గుండ్లసింగారం శివారులోని సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జి కోతకు గురై ప్రమాదకరంగా మారింది. యడవెల్లి, టీక్యాతండా, చిల్పకుంట్ల గ్రామాల రహదారులు వరద ప్రవాహానికి కోతకు గురికావడంతోపాటు పలు పంటపొలాలు దెబ్బతిన్నాయి. పెద నెమిలలో 4, మిర్యాలలో 7 ఇళ్లు కూలిపోయినట్లు అధికారులు నివేదించారు. దెబ్బతిన్న రహదారులను, ఇళ్లను మండల ప్రత్యేక అధికారి బాలు, ఎంపీడీఓ సునీత సందర్శించారు.

మద్దిరాల : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఆయా గ్రామాల్లో తీవ్ర నష్టం వాటిల్లడంతో తహసీల్దార్ అమీన్‌సింగ్ సోమవారం ఆయా గ్రామాల్లో పర్యటించారు. చందుపట్లలో పెద్ద చెరువు కట్ట తెగడంతో దానిని ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. అదే విధంగా గ్రామంలో వర్షానికి కూలిని ఇంటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఇరిగేషన్ డీఈఈ, గ్రామస్తులు పాల్గొన్నారు.

నష్టపోయిన పంటల పరిశీలన

ఆత్మకూర్ (ఎస్) : రాష్ట్రవ్యాప్తంగా కురిసిన తుపాన్ మూలంగా నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఏఐకేఎమ్ఎస్ జిల్లా నాయకుడు అలుగుబెల్లి వెంకటరెడ్డి, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో వర్షాలకు నష్టపోయిన పంటలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వరికి ఎకరానికి రూ.40 వేలు, పత్తికి ఎకరానికి రూ.30 వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ మండల ప్రధాన కార్యదర్శి పోతురాజు ప్రతాప్, ఏఐకేఎమ్ఎస్ నాయకులు బాదే రాములు, ఆడెపు జానమ్మ, ఆడెపు భిక్షం, ధర్మయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇళ్ల పరిశీలన

పెన్‌పహాడ్ : వర్షాలకు అనంతారం, పొట్లపహాడ్, అన్నారం గ్రామాల్లో పలువురి ఇళ్లు కూలిపోయాయి. కూలిన ఇళ్లను సోమవారం తహసీల్దార్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇళ్లలోకి చేరిన నీరు

తుంగతుర్తి : వర్షాలకు ఇళ్లలోకి నీరు చేరింది. కొత్తగూడెంలో మారోజు అప్పయ్య, పూసపల్లి సోమయ్య, గొల్లపల్లి వెంకటమ్మ ఇళ్లలోకి నీరు వచ్చాయి. దీంతో ధాన్యం, సామగ్రి తడిసిపోయింది.

నిలిచిన రాకపోకలు

వర్షాలకు రుద్రమదేవి చెరువు నిండి అలుగుపోయడంతో వెలుగుపల్లి శివారులోని కేశవాపురం మధ్యలో ఉన్న బంధం వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వెలుగుపల్లి-కేశవాపురం గ్రామాల వద్ద రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి. సంగెం నుంచి కోడూరుకు వెళ్లే రహదారిపై రుద్రమదేవి చెరువు అలుగు నీరు ఉధృతంగా ప్రవహించి సంగెం-కోడూరు గ్రామాల మధ్య రాకపోకలు నిలిపోయాయి.



పెన్‌పహాడ్ అనంతారంలో కూలిన ఇంటిని పరిశీలిస్తున్న తహసీల్దార్



మద్దిరాల : చందుపట్లలో..



అర్వపల్లి: రామన్నగూడెంలో కోతకు గురవుతున్న 71డీబీఎం కాలువ

నేడు సీపీఎం జిల్లా స్థాయి సమావేశం

నాగారం : సూర్యాపేటలో మంగళవారం జరిగే సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ విస్తృత స్థాయి సమావేశానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీలు హాజరవుతారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయనతోపాటు సీపీఎం నాయకులు కండె భిక్షం, మారయ్య, రాములు తదితరులు ఉన్నారు.

రైతులను ఆదుకోవాలి

నాగారం : రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల మూలంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో భారీగా పంట నష్టం జరిగిందన్నారు. నష్టపోయిన పంటలను తక్షణమే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు వరికి ఎకరానికి రూ.40వేలు, పత్తికి ఎకరానికి రూ.30 వేల చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు. వర్షాలకు ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలన్నారు. ఇంకా వర్షం, వరద ప్రమాదం పొంచి ఉన్నందున ముందస్తుగానే తగిన సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, నాయకులు తడకమళ్ల సంజీవ, జాజుల సామేల్, యానాల సుధాకర్‌రెడ్డి, లింగారెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో నీటి తొలగింపు



కేజీబీవీలో తగ్గిన నీరు

అర్వపల్లి : భారీ వర్షాలతో అర్వపల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఆవరణలోకి చేరిన వరద నీటిని రెండు రోజులుగా తొలగిస్తున్నారు. సంత సమీపంలో తాత్కాలికంగా కాలువ మూతలను తొలగించి నీటిని చెరువుకు వెళ్లేలా తవ్వించారు. దీంతో కేజీబీవీ ఆవరణలో చాలావరకు నీళ్లు తగ్గిపోయాయి. బాలికలను ఇళ్లకు పంపించారు. ఒకటి రెండు రోజుల్లో విద్యాలయాన్ని తిరిగి ప్రారంభిస్తామని ఎంఈఓ బాలునాయక్ తెలిపారు.

వృద్ధుడికి పరామర్శ

తుంగతుర్తి : కొత్తగూడెం గ్రామానికి చెందిన బచ్చు సత్తయ్య ఇటీవల ప్రమాదవశాత్తు జారి పడటంతో కాలు విరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావు సోమవారం ఇంటికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు.

అధికారులు సహాయక చర్యలు చేపట్టాలి

● ఎమ్మెల్యే మందుల సామేల్



నూతనకల్ : గుండ్లసింగారం బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్ : అధికారులు వరద సహాయక చర్యలను త్వరితగతిన చేపట్టి బాధితులను ఆదుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిలో పాలేరు వాగుపై ఉన్న బ్రిడ్జిని, మిర్యాల గ్రామంలో ముత్యాలమ్మ కుంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బ్రిడ్జి నిర్మాణం కోసం రూ. 15కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అధికారులు ప్రస్తుత బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రవాణాకు అంతరాయం కలుగకుండా చూడాలని అన్నారు. అలాగే కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని తెలిపారు. మిర్యాలలో కట్ట నిర్మాణ పనులను చేపట్టడంతోపాటు గ్రామంలో ఇళ్లు దెబ్బతిన్న వారి వివరాలను సేకరించి సహాయం అందించేలా చర్యలు చేపట్టాలని స్థానిక అధికారులను ఆదేశించారు. అనంతరం బిక్కుమళ్ల గ్రామ మాజీ సర్పంచ్ కొమ్ము నాగేశ్వర్‌రావు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, ఎలిమినేటి కృష్ణప్రశాంత్, భూరెడ్డి సంజీవరెడ్డి, మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న, పన్నాల మల్లారెడ్డి, కట్ట మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

మద్దిరాల : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. వర్షాలకు దెబ్బతిన పంట పొలాలను, చెరువులను, రహదారులను సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. అదే విధంగా పోలుమల్ల గ్రామ శివారులోని 365 జాతీయ రహదారి వర్షానికి దెబ్బతినడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే రహదారి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరపురాని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి



సూర్యాపేట : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చివ్వెంల: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేట : మరపురాని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రెడ్‌హౌజ్, కాంగ్రెస్ పార్టీ జి ల్లా కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేద ప్రజలకు ఎన్నో పథకాలు అమలు చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్, కౌన్సిలర్ వేములకొండ పద్మ, కక్కిరేణి శ్రీనివాస్, అన్నమయ్య రాము, నాగుల వాసు, పందిరి మల్లేష్, రుద్రంగి రవి, మధుకర్, బొడ్డు సాయి, దివ్య, రాంబాయమ్మ, రావుల రాంబాబు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళి

చివ్వెంల : మండల పరిధిలోని జి.తిరుమలగిరి గ్రామంలో మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నోజు నర్సింహాచారి, నల్లబోలు రాఘవరెడ్డి, పిట్ట వెంకట్‌రెడ్డి, వీరారెడ్డి, రఘువీర్ రెడ్డి, సైదులు, గోపిరెడ్డి, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్ల భూములకు పట్టాలివ్వాలని వినతి

భానుపురి : సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం కుడకుడలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 126లో, నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో సర్వే నంబర్ 243, 244లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో సోమవారం ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడారు. సూర్యాపేట, నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు పట్టాలివ్వాలని గత ప్రభుత్వ హయాంలో మంత్రి జగదీష్‌రెడ్డికి, కలెక్టర్లకు, తహసీల్దార్‌లకు అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని తెలిపారు. పైగా గుడిసెలను తీసివేసి, అక్రమ కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవే ప్రభుత్వ భూముల్లో పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించి ఇళ్ల భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, మాస్‌లైన్ పార్టీ డివిజన్ నాయకులు పిడమర్తి లింగయ్య, ఎస్‌కే సయ్యద్, వాజిద్, రాంజీ, గులాం హుస్సేన్, అంజయ్య, జ్ఞానసుందర్ పాల్గొన్నారు.



ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అలుగు పోస్తున్న చెరువులు, కుంటలు

సూర్యాపేట రూరల్ : గత రెండు రోజులుగా భారీగా వర్షం కురవడంతో చెరువులు, కుంటలు పూర్తిగా నిండి అలుగు పోస్తున్నాయి. మూడో రోజు వర్షం కొంత మేర తగ్గుముఖం పట్టింది. అయినా చెరువులు, కుంటలు, వాగుల్లో వరద ప్రవహిస్తోంది. కాసరబాద గ్రామంలో వరద ప్రవాహం కొనసాగడంతో గ్రామ ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షానికి యండ్లపల్లి, రామారం, బాలెంల గ్రామాల సమీపంలోని వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. మూడో రోజు వర్షం తగ్గడంతో విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరా చర్యలు చేపట్టారు.

అలుగుపోస్తున్న చెరువుల పరిశీలన

నాగారం : పస్తాల గ్రామంలో అలుగుపోస్తున్న చెరువులను తహసీల్దార్ బ్రహ్మయ్య, ఇరిగేషన్ డీఈఈ పిచ్చయ్యలు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పస్తాలలోని చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. అనంతరం అలుగుపోస్తున్న బ్రహ్మాండ్లకుంట, తాళ్ల కుంట, పెద్ద చెరువుల తూములను పరిశీలించారు. కట్టలు, తూములు తెగిపోయే అవకాశం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ఖదీర్, శివ, గ్రామస్తులు పాల్గొన్నారు.



నాగారం : పస్తాలలో అలుగుపోస్తున్న చెరువును పరిశీలిస్తున్న తహసీల్దార్, డీఈఈ



తుంగతుర్తి : సంగెం-కోడూరు రహదారిపై ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు



సూర్యాపేట రూరల్ : అలుగుపోస్తున్న యర్కారం చెరువు



అర్వపల్లి : అలుగుపోస్తున్న జాజిరెడ్డిగూడెం తీగల చెరువు

బీమా వారోత్సవాలు ప్రారంభం

తిరుమలగిరి : ప్రతి ఒక్కరూ బీమా చేసి ధీమాగా ఉండాలని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ కోరారు. తిరుమలగిరిలోని ఎల్ఐసీ కార్యాలయంలో సోమవారం ఇన్సూరెన్స్ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ అనిల్‌కుమార్, రాజ్‌కుమార్, ఎలేందర్, శ్రవణ్‌కుమార్, ఎల్ఐసీ కడారి సోమయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

అర్వపల్లి : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామన్నగూడెం గ్రామ హెల్త్ అసిస్టెంట్ గిరిజ కోరారు. రామన్నగూడెం తండాలో సోమవారం వైద్యసిబ్బంది ఫీవర్ సర్వే నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ప్రతిరోజు 20 కుటుంబాలు సర్వే చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్త పొట్టిపాక శైలజ, తండా గిరిజనులు పాల్గొన్నారు.